
# యవ్వనస్తుల ప్రపంచం

జూన్ 2023


ఓటములను చూసి వెనుతిరుగకుండా
నీ లక్ష్యాన్ని చేరుటకు

# ప్రయాసపడు!











## ప్రధానద్వారము

# ప్రయాసపడెను!

ప్రియమైన యవ్వన హృదయాలకు ప్రేమతో వందనాలు!

యూదా పద్ధతులను ధృఢముగా ఆచరించి, క్రీస్తు అన్న పేరు లేకుండా చేయుటకు సౌలు అనేక ప్రయత్నాలను చేసాడు. దమస్కునకు పోవు మార్గములో నిజమైన దేవుడిని చూచి మారుమనస్సు పొంది, యేసు క్రీస్తే దేవుడు అని ధృడనిశ్చయంతో ఖండాంతరాలకు సువార్తను తీసుకెళ్ళుటకు పౌలు ప్రయాసపడెను. యేసుయొక్క నామమును ఆసియా మైనరు మరియు ఐరోపా ఖండాలకు తీసుకెళ్ళినవారు. చాలా వ్యతిరేకతలు, చాలా కుట్రలు, చాలా కష్టాలు చాలదన్నట్టు ఇతను వెళ్ళే పరిస్థితులలో సువర్త కొరకు పౌలు పడ్డ ప్రయాసము ఎవరు కాదనలేరు.

యూదులు 39 దెబ్బలు = ఐదు సార్లు ( 195 Lashes)

మూడు సార్లు బెత్తములతో=కొట్టబడితిని (Iron Rod)

ఒకసారి రాళ్లతో కొట్టబడితిని. ముమ్మారు ఓడ పగిలి శ్రమపడితిని. ఒక రాత్రింబగళ్లు సముద్రములో గడిపితిని.

అనేక పర్యాయములు ప్రయాణములలోను, నదులవలననైన ఆపదలలోను, దొంగలవలననైన ఆపదలలోను, నా స్వజనులవలననైన ఆపదలలోను అన్యజనులవలననైన ఆపదలలోను, పట్టణములో ఆపదలోను, అరణ్యములో ఆపదలోను, సముద్రములో ఆపదలోను, కపట సహోదరులవలని ఆపదలలో ఉంటిని. ప్రయాసతోను, కష్టములతోను, తరచుగా జాగరణములతోను, ఆకలి దప్పులతోను, తరచుగా ఉపవాసములతోను, చలితోను,

2 కొరింథి: 11:24-28 వరకు గల వాక్యములోనే తాను క్రీస్తుకొరకు, సువార్తను తీసుకెళ్ళుటకు ఆయన యొక్క ప్రయాసమును పట్టికవేయుచున్నాడు.

ఇవన్ని సువార్తను ప్రకటించుటకు చేసిన ప్రయత్నములో అతనికి వచ్చిన కష్టములు. అన్ని కష్టాలలోను సోలిపోకుండా, వెనుతిరుగకుండా, భయపడకుండా, తెగించి, లేచి, త్వరపడి వెళ్ళి సువార్తను ప్రకటించుటకు ప్రయాసపడెను పౌలు. అదిమాత్రమేకాదు, తాను వెళ్ళే సువార్తను ప్రకటించిన అన్ని స్థలములలోను, తదుపరి పనులను, సేవలను చేయుటకు పౌలు ప్రయాసపడెను. ఇన్ని కష్టాలలోను, సమయమును వృధా చేయకుండా ఆత్మ భారములో తనను నెట్టివేయుటవలన, ప్రతిఒక్క సంఘమునకు ఉత్తరము వ్రాసాడు. అవి అన్ని ఈనాడు మనకు లేఖనములుగా మనలను బ్రతికించే దేవుని వాక్యాలుగా నిర్మించబడియున్నది.

**ప్రయాసమునకు మరొక పేరే పౌలు అంటే అతిశయోక్తి కాదు. అదే సమయము ఇలా ఒక మనిషిద్వారా ప్రయాసపడుటకయితే, మనము ప్రయత్నించవచ్చును అన్న ధృడనిశ్చయము, కోరిక కలుగుచున్నది.**

**నాకు ప్రియమైన యవ్వనస్థుడా! దేవుని రాజ్యముయొక్క సువార్తను ప్రకటించుటకు నీవు తీసుకొన బోవు నీయొక్క ప్రయాసమే అంత్యదిన ఉజ్జీవముకొరకు, నీవు చేయబోయే పాత్ర!**

"యేసు అను సువార్తను సౌలు ప్రేమతో ప్రయాసపడెను"

క్రీస్తు పరిచర్యలో
అవినాష్



# బెయేర్షెబా



**ప్రియమైన యవ్వనస్థులారా! లేఖనాల దేశము అన్న శీర్షికతో ప్రతి నెల లేఖనాలలో సూచించిన కొన్ని దేశములను దాని యొక్క ప్రముఖ చిత్రపటాలను గురించి పలు ప్రాముఖ్యమైన సంగతులను మీరు చదివి తెలిసుకొనియుండెదరు! తదుపరి ఈ నెల మనము చూడబోయే దేశము పేరే “బెయేర్షెబా”.**

## పరిచయం:

- బెయేర్షెబా ఒక పురాతన పట్టణము.
- పరిశుద్ధ గ్రంథములో 16 సారు బెయేర్షెబా అన్న పేరు సూచించబడింది.
- “బెయేర్” అనగా “బావి”, “షెబా” అనగా “ఏడు” అని సూచించబడుతుంది. కాబట్టి, బెయేర్షెబా అనేదాని అర్థము “7వ బావి” అగును.
- ఈ దేశము పాలస్తీనా దేశములో ఉత్తర దిక్కునకు సంభంధించింది.


## బెయేర్షెబా పేరు వచ్చుటకు కారణము ఎవరు అని మీకు తెలుసునా?

దానికి కారణము మన విశ్వాసము తండ్రి అయిన అబ్రాహాము వారు. దీనిని తెలుసుకొనుటకు మీ యొక్క గ్రంథములో ఆదికాండము 21:31-34 వరకు వున్న గ్రంథ ముఖ్యమయిన భాగమును చదవండి.

## బెయేర్షెబా యొక్క విశేషాలు.

- బెయేర్షెబాలో మొట్టమొదటగా నివసించినవారు అబ్రాహాము (ఆదికాండము. 22:19).
- ఇస్సాకు కూడా ఈ స్థలములో బావి ఒకటి త్రవ్వి నీరు వచ్చినందువలన “షెబ” అని పేరుపెట్టారు. కాబట్టి ఆ ఊరీపేరు ఈనాటి వరకు బెయేర్షెబా అనబడుతుంది.
- ఇస్సాకు కుమారుడైన యాకోబు కూడా ఈ స్థలములో నివాసమున్నారు. తరువాత బెయేర్షెబా నుండి ప్రయాణముచేసి హారానుకు వెళ్ళి తన మామయినటువంటి లాబాను ఇంటికి వెళ్ళారు.
- ఐగుప్తులో బానిసగా ఉన్న ఇశ్రాయేలియులు మోషే యొక్క నాయకత్వంలో వాగ్ధానము చేయబడ్డా కనాను దేశమువైపుకు బయలుదేరారు. యెహోషువ ఇశ్రాయేలీయులకు ఆ దేశమును బాగములుగా పంచి ఇచ్చినప్పుడు, యూదా యొక్క కుమారులకు స్వతంత్రముగా ఇచ్చారు.
- సమూయేలు ఆయన యొక్క కుమారులు బెయేర్షెబాలో న్యాయాధిపతులుగా ఉన్నారు.
- ఇశ్రాయేలు యొక్క బానిసత్వ రోజుల తరువాత నెహెమ్యా రోజులలో బెయేర్షెబా దాని యొక్క గ్రామములు నివసింపదగినవిగ ఉన్నాయి.

**మనము నివసించుచున్న ఈ కాలములోకూడ పచ్చని, బలమైన దేశముగా ఉన్నది అని పురావస్తు శాస్త్రజ్ఞులు తెలుపుచున్నారు.**










# అద్భుతమునకు పైన అద్భుతము

ఒక రోమన్ క్యాథలిక్ కుటుంబములో జన్మించిన సహోదరికి, దేవుడు కనిపించి, ముఖాముఖిగా కలుసుకొని, ఆయన వైపుకు త్రిప్పుకొనియున్నారు. ఇది ఎలా జరిగింది అని వారే మనతో వారి అనుభవములను పంచుకొనుచున్నారు.



## మీ గురించి మరియు మీ కుటుంబము గురించి చెప్పండి?

నా పేరు జెగన్సీ. తూతుకుడి జిల్లాలోగల పుణ్యాకాయల్ అనే ప్రాంతములో శ్రీజగన్, శ్రీమతి పమీలా అనే దంపతులకు పెద్ద కుమార్తెగా జన్మించాను. నాకు ఒక తమ్ముడు కలడు. నేను RC క్రైస్తవ కుటుంబములో చాలా భక్తితో పెంచబడ్డాను. నేను చిన్ననాటినుండే ప్రతిరోజు RC ప్రార్థనామందిరాన్నికి తప్పకుండా వెళ్ళేదానిని. చిన్ననాటినుండి యేసుకన్నా మాతామీద ఎక్కువ భక్తి ఉనింది. ఎవరైన నన్ను సంఘమునకు పిలిస్తే నాకు నచ్చదు.

## సరి... మాతా పైన భక్తితో ఉన్న మీరు ఎలా యేసును వెదకుటకు ప్రారంభించారు?

నేను ఏడవతరగతి చదువుచున్నప్పుడు, మా అమ్మ 100 రోజులు పనికి వెళ్ళారు. ఒక రోజు మరణించిన వారిని పాతిపెట్టే స్థలములో, మట్టిని తీసి ఇచ్చేపనిని చేయుచున్నారు. ఆరోజు సాయంత్రము ఇంటికి వచ్చిన వెంటనే వారి కంటికి ఒక నల్ల రూపము కనిపించినట్లు ఉన్నది. మా ఊరిలో ఒక సేవకుడు వచ్చి అమ్మ కొరకు ప్రార్థించినప్పుడు కొన్ని మార్పులు ఏర్పడినది. దాని తరువాత అమ్మా, పక్కనే ఉన్న ఒక సంఘమునకు నన్ను, తమ్ముడిని తీసుకెళ్ళారు. నాన్నగారు మాతో కూడా రాలేదు. నేను కూడ ఇష్టంలేకుండా వెళ్ళాను. ఆరు రోజులు మాత్రమే RC సంఘమునకు వెళ్ళేదానిని. ఆదివారము మాత్రం వేరొక సంఘమునకు వెళ్ళేదానిని. ఆరాధన ముగిసిన వెంటనే మా అమ్మ పండ్లరసము, ద్రాక్ష, పాలకోవా తీసి ఇచ్చేవారు. దీనికి ఆశపడే అమ్మతో పాటు వెళ్ళేదానిని. ఇలా 6 రోజులు మాతా గుడికి, ఒక రోజు సంఘమునకు కొన్ని నెలలుగా పోవుచున్నాను. నా స్నేహితులు 6 రోజులు వస్తున్నావు, ఎందుకు ఆదివారం మాత్రము RC గుడికి రావట్లేదు అని అడిగేవారు. నేను వేరే సంఘమునకు వెళ్ళుచున్నాను అన్నవెంటనే 'Fatherవద్ద చెప్పమన్నారు. నేను కూడా వెళ్ళి చెప్పాను. వెంటనే వారు "క్యాథలిక్ సంఘమునుండి ఎటువంటి సౌలభ్యమువద్దు" అని వ్రాసికొని రమ్మన్నారు. నేను కూడ వ్రాసి ఇచ్చి, నేను అమ్మతో కూడ సంఘమునకు వెళ్ళుటను కొనసాగించాను.


Sister Jegancy

## సరి మీరు RC క్యాథలిక్కు వెళ్ళలేదు... ఆత్మీయ సంఘమునకు వెళ్ళిన తరువాత మీ జీవితములో వచ్చిన మార్పు ఏమి?

Sunday క్లాసుకు వెళ్ళుటను కొనసాగించాను. నా యొక్క ప్రార్థనా జీవితము వృద్ధి అగుట మొదలయింది, ఎలా ప్రార్థించాలి అని తెలిసింది. మా పెద్దమ్మగారి ఇంట్లో కుటుంబ ప్రార్థనలో కలుసుకునే దానిని. వారు వేరొకరికొరకు ప్రార్థించుటను

చూచి, నేను నేను కూడ మా ఇంట్లో అమ్మా, తమ్ముడు, పిలిచి కుటుంబ ప్రార్థన చేయుటకొరకు ప్రారంభించాను. మేము ఒక గుడిసె ఇంట్లోనే జీవించేవారము. అ ఇంట్లో బాత్రమ్ వసతి కూడా లేదు. నేను ఒకరోజు, యేసయ్యా మాకు ఒక బాత్రమ్ కూడాలేదు. నేను ఒక రోజు, యేసయ్యా మాకు ఒక బాత్రమ్ కట్టివ్వండి అని ఒక చిన్న ప్రార్థన చేశాను. యేసయ్య నా ప్రార్థనను విని ఒకరి సహాయంతో ఒక బాత్రమ్ కట్టించారు. వరద వచ్చినట్లయితే మా ఇంట్లోకి నీరు వచ్చును. మా ఇంట్లో ఉండుటకు వీలుపడదు. ఆ సమయమందు మా అవ్వగారి ఇంటికి వెళ్ళేవారము. ఈ రోజు నేను యేసయ్య వద్ద, మాకు ఒక చిన్న ఇల్లు కట్టివ్వండి అని ప్రార్థన చేశాను. ఆ ప్రార్థన విని, ప్రభుత్వ సహకారముతో దేవుడు అందమైన ఇంటిని కట్టించారు. ఇంకా చాలా అవసరాలను దేవుడు ఆదుకొన్నారు. దాని తరువాతనే బాప్తిస్మము పొందుకొన్నాను.

### సూపర్.... ప్రార్థించి, ప్రార్థించి యేసయ్య చాలా అద్భుతాలు చేసియున్నారు.... తదుపరి మీ ప్రార్థన జీవితము ఎలాగున్నది?

12వ తరగతి పరీక్షలు ముగిసిన తరువాత, నేను నర్సింగు చదువుటకు ఆశపడ్డాను. కాని నా వల్ల చదువుటకు కాలేదు. ఇంట్లో కష్టాలనిమిత్తము ఒక కంపెనీలో పని చేశాను. పనికి వెళ్ళుటకు ప్రారంభించినప్పటినుంచి నా యొక్క ప్రార్థనా జీవితము తగ్గుటకు ప్రారంభించింది. పని ముగించి వాహనములో వచ్చునప్పుడు సినిమా పాటలకు నాట్యము చేసేదానిని. సినిమా పాట పాడేదానిని. 2021వ సంవత్సరము నవంబరు 13వ తేది నా యొక్క తండ్రిగారికి రాత్రంతా ఎక్కిళ్ళూ వస్తూనే ఉన్నది. ఎక్కిళ్ళూ ఎక్కువగా ఉండుటచేత గుండెనొప్పి ఏర్పడ్డది.



ఆయన వల్ల ఆ నొప్పి తట్టుకొలెక ఆసుపత్రికి తీసుకొని వెళ్ళాము. అక్కడ స్కాన్ చేసి చూసినప్పుడు ఎక్కువ మధ్యం సేవించినందువల్ల తనకు ఈ సమస్య వచ్చినది అని అన్నారు. మాత్రలు తీసుకొనికూడా స్వస్థపడలేదు. నేను ఆసుపత్రిలో ఉండి తండ్రికొరకు ప్రార్థించాను, నేను ప్రార్థించుచున్నప్పుడే నా పాపములు నా కంటి ముందుకు వచ్చి నిలబడింది. వెంటనే నేను యేసయ్య వద్ద ఇంకా సినిమా పాటలు పాడను, నాట్యమాడను అని నన్ను అప్పగించుకొని ప్రార్థించాను. నాన్నగారికి తినుటకు ఇచ్చేటువంటి ప్రతిఒక్కదానిని ప్రార్థించి ఇచ్చుటకు ప్రారంభించాను. ఇలాగే రెండు వారాలు గడచిపోయింది. ఒకరోజు రాత్రి మేము కుటుంబముగా ప్రార్థించాము ఆ ప్రార్థన సమయమందు నేను మా తండ్రి వద్ద ఇక మీదట త్రాగను అని చెప్పి ప్రార్థించమని అడిగాను. అలాగే వారు కూడా అంగీకరించారు. మరిసటి రోజు ఎక్కిళ్ళూ రాలేదు. దేవుడు మా ప్రార్థనను విని నాన్నగారికి ఆ



బలహీనతనుండి విడుదలనిచ్చారు. ఒక సంవత్సరముగా మేము కుటుంబముగా సంఘమునకు వెళ్ళుచున్నాము. ఒక సంవత్సరముగా నాయొక్క తండ్రిగారు త్రాగుడును మానివేశారు.

### సరి... అద్భుతమునకు పైన అద్భుతము... మీకు దేవునికి గల సంబంధములో ఎలా ఉన్నారు?

నేను పనికి వాహనములో వెళ్లునప్పుడు. సినిమా పాటలను వింటే పాడాలనిపిస్తుంది. కాని నేను యేసయ్యా అని చెప్పుకుంటూనే ఉంటాను. ఫిబ్రవరి 16వ తేది నా శరీరములో బలహీనత ఏర్పడి, ఊపిరివదలలేక, నిద్రపోలేక మిక్కిలి కష్టపడ్డాను. నాకు మరణ భయము కలిగింది, నేను Youtubeలో ఒక సీరియలుకు బానిసగా అయిఉన్నాను. నేను అప్పగించుకొనియుండినను సీరియలును చూచుటాను నేను వదలలేకున్నాను.

నా శరీరము మిక్కిలి బలహీనముగ ఉండినందువల్ల అద్భుత విడుదల ప్రార్థనకు వెళ్ళి ప్రార్థించి, ప్రార్థించుటవలన కొన్ని మార్పులు జరిగినది. నేను ఇకమీదట సీరియల్ చూడనని అప్పగించుకున్నాను. ప్రభువు విడుదలననుగ్రహించారు. 2022, జూన్ నెల 3 రోజులు జరిగిన కూడికలో మొదటిరోజు రాత్రి జరిగిన ప్రార్థనలో నన్ను నేను పూర్తిగా అప్పగించి ప్రార్థించినప్పుడు, ఒక హృదయము, అందులో అగ్ని ఎరుపు రంగులో హృదయాకారములో ఉండినది. ఒకరు నాతో మాట్లాడుటను గ్రహించాను. నీ యొక్క హృదయము నా యొక్క హృదయముగా మరినది అని చెప్పారు. నా యొక్క పాపములు నా నుండి బయలువెల్లుట గ్రహించాను.) రెండవరోజు జరిగిన ప్రార్థనలో 'ఎవరికి ఏమి పిలుపు అని దేవుడు

బయలుపరుస్తారు' అని చెప్పారు. నా గురించి ఏమీ ప్రణాళికను ఉంచికొనియున్నారు? నాకు సంబందించిన పిలుపు ఏమి అని బయలుపరచునట్లుగా ప్రార్థించాను. ప్రార్థనా సమయములో నేను కొన్ని దర్శనములను చూచినపిదప, పౌలుకు సంబందించిన ఆహ్వానము అని స్టేజిపైనుంచి సేవకులు చెప్పారు. నేను ముందుకు వెళ్లవలెనని భయపడి క్రిందే కూర్చున్నాను. కొందరు రాకుండా అక్కడనే ఉన్నారు, దేవదూతలు మీ చేతులను పట్టుకొని రాబోవుచున్నారు అని సేవకులు అన్నారు. చెప్పిన వెంటనే నా చేతులను ఇద్దరు పట్టుకొని తీసుకెళ్ళులాగున అనిపించింది. కన్నులను తెరచి చూచినప్పుడు, నేను ముందుగా నిలబడుకొనియున్నాను. ముందుగ వచ్చిన అందరికి పౌలుకు తగిన ఆహ్వానము అని అన్నారు. దేవుడు నాకు పౌలు సంబందించిన ఆహ్వానమును అందించారు.

## సూపర్.... పౌలుకుసంబందించిన ఆహ్వానాన్ని పొందిన మీరు.... ఇప్పుడు ఏమి చేయుచున్నారు?

మేము ముగ్గురము కలుసుకొని ప్రార్థించి దేవునికొరకు సేవ చేయుటకు ప్రారంభించాము. కరపత్రములను అందించుట. Prayer walk వెళ్ళుట, వ్యాదిగ్రస్థుల ఇంటిలోనికి వెళ్ళి ప్రార్థించుట, సండేక్లాసు నడుపుట, యేసును ఎరుగని పిల్లలకు యేసయ్యాను గురించి చెప్పి, ప్రభువులోనికి నడిపించుట అని యేసయ్యాకొరకు పలు సేవలు చేశాను. కాని మొబైల్ బానిసత్వమునుండి నా వల్ల బయటపడుటకు వీలుకాలేదు. కూడిక ముగిసిన వెంటనే నా ప్రార్థనా సమయము అధికమయ్యింది.

ప్రార్థనలో అధిక సమయము యేసయ్యవద్ద ఉండేదానిని. కాని మొబైల్ చూచుటను వదులుకోలేకపోయాను. Charge పెట్టి వాడేదానిని. మరల మరల status చూసేదానిని. ఇలా ఉన్నప్పుడు కూడిక ముగిసిన ఒక నెలలో నా మొబైల్ నేను ఉపయోగించుటకు వీలులేకుండ పోయింది. ఇంట్లో మొబైల్ తీసివ్వలేదు. మొబైల్ కావలెనని యేసయ్య వద్ద ప్రార్థించాను. కాని మొబైల్ దొరుకలేదు. ఆ తరువాత మొబైల్ పైన విరక్తి కలిగింది. ఆ మొబైల్ బానిసత్వమునుండి దేవుడు పూర్తిగా నాకు విడుదలననుగ్రహించారు.9 నెలలుగా నా వద్ద మొబైల్ లేదు. ఇప్పుడు ఇంట్లో గల బటన్ మొబైల్ ద్వారా conference prayer చేయుచున్నాను. మనుష్యులంరి చూపునకు చిన్నదానిగాను,




తక్కువైనవ్యక్తిగా ఉన్న నన్ను దేవుడు గొప్పగా చేసి ఆయనయొక్క సేవను జరిపించుచున్నారు. ఇప్పుడు నేను మా ఊరిలో గల ఒక Browsing Centreనందు పని చేయుచున్నాను. అక్కడికి వచ్చుచున్న ప్రతిఒక్కరికి యేసయ్యాను గురించి చెప్పుచున్నాను. ప్రతిరోజు రాత్రిపూట Conference Callలో ప్రార్థించుచూ వచ్చుచున్నాను. ఎవరు నన్ను ఆహ్వానించినను, వారికి వెళ్ళి ప్రార్థిస్తాను. ప్రస్తుతం నేను క్రీస్తు యొక్క స్థానాధిపతిగా ఉన్నాను.

## దేవుడు మిమ్ములను ఉపయోగించు విధమును చూచునప్పుడు మిక్కిలి ఆశ్చర్యముగా ఉన్నది. సరె... యవ్వనస్థులకు ఏమి చెప్పాలనుకుంటున్నారు?

'యవ్వనమందు నిన్ను సృష్టించిన వానిని తలంచుకో" అని పరిశుద్ధగ్రంథము చెప్పుచున్నది. కాని మనము మన సృష్టికర్తయైన ప్రభువును వెదకకుండునట్లు శాతాను మనలను పాపపు వలలో చిక్కుకొనునట్లు మనలను అనేక శోధనలను చిక్కుకొనునట్లు తీసుకొనివచ్చును. వాటన్నిటినుండి తప్పించుకొనుటకు ఒకే ఒక్క మార్గము ఆయన సమూహమునందు కూర్చొని ఆయన గ్రంథమందు ప్రేమతోఉండి ఆయన వాక్యములను ధ్యానించుటే. ఈ లోక భోగాలకు మిమ్ములను భానిసలుగాకావించుకోకుండ, ఆత్మీయ ఖడ్గము ద్వారా వాటిని జయించి, దేవునికొరకు ధృఢసంకల్పముతో లేవండి, ప్రార్థనలో నిలిచియుండండి. నా జీవితములో అద్భుతములు చేసిన దేవుడు మీకు కూడా చేయుటకు శక్తిమంతుడుగా నున్నాడు.

**ప్రియమైన యవ్వనస్థులారా! సినిమాలకు, సీరియళ్లకు బానిసగా ఉన్న సహోదరి జగన్సీని ప్రభువు ప్రత్యేకించి ఈ రోజు వారి ద్వారా ఒక పెద్ద సేనను లేవనెత్తుతు వచ్చుచున్నారు. మీరు ఈ సహోదరివలె ఈ కొన్ని పాపపు అలవాట్లలో చిక్కుకొనియున్నారా? ఈ రోజు అప్పగించుకోండి! విడుదలను పొందుకొంటారు! మీరు కూడా ఒక స్థానాధిపతిగా మారవచ్చునే!**

# ఆత్మవిశ్వాసము ధృఢమైన "హస్తము" గా మారెను!



యవ్వన సాధకులకు నా యొక్క ప్రియమైన అభినందనలు! ఈ లోకములోగల అందరు మనుష్యులలోను ఏదైనా సాధించాలి మరియు విజయము కలిగిన జీవితము జీవించాలి అన్న ఆశ అందరిలోను ఉంటుంది. కాని ఆ ఆశ, ఆశగానే ఉండినట్లయితే మనవల్ల విజయమును సాధించలేము. సాధించాలి అంటే ప్రయత్నము కూడా చేయాలి. దానికి ఒక మెట్టు పైకి ఎక్కి పోరాడవలెను. అలా పోరాడి విజయమును పొందుకొన్న ఒక యవ్వన సాధకురాలి యొక్క జీవితపు పోరాట సాధన పయనము మీ కొరకు! ! !.







Bethany Meilan Hamilton ఫిబ్రవరి 8, 1990వ సంవత్సరమున జన్మించారు. తనయొక్క మూడవ యేట Surf చేయుట ఎలా అని నేర్చుకొనుటకు ప్రారంభించారు. బేతాని తనయొక్క ఎనిమిదవ సంవత్సరము surf చేయుటకు ప్రారంభించారు. Surfing పైన Bethany ఎక్కువ శ్రద్ధ పెట్టారు. అందులో సాధించుటకు కోరినారు. బాగా సాగుతున్న జరుగుతున్న బేతనియ జీవితములో భారీ విపత్తును ఎదుర్కొన్నారు.

అక్టోబరు 31, 2003 వ నాడు, తన యొక్క 13వ సంవత్సరములో తన యొక్క సహచరులతో surfing చేయుటకు సముద్రములోనికి వెళ్ళారు. బేతాని surf boatలో పండుకొనీ తన యొక్క సహచరులతో మాట్లాడుతున్నప్పుడు. హఠాత్తుగా అనుకోనివిధంగా 14 అడుగుల పొడవుల పులిషార్క్ బేతనీయను దాడిచేసింది. ఈ దాడిలో బేతనియా యొక్క ఎడమ చేతిని కొరికింది. దగ్గరలో ఉన్న సహచరులు ఆమెను దగ్గరలోని ఆసుపత్రికి తీసుకెళ్ళారు. తన శరీరములోని సగము రక్తమును కోల్పోవడముతో పాటు, తన యొక్క ఎడమచేతిని పూర్తిగ కోల్పోయారు. మన యొక్క చేతిని కోల్పోయాము, ఇక మన వల్ల ఏమి చేయలేము అని ఇంట్లో కృంగిపోలేదు. ఈ దుర్ఘటన జరిగిన కొద్దిరోజులలోనే మరల surfing చేయుటకు ప్రారంభించారు. చాలా పోటీలలో పాల్గొని ప్రథమ స్థానాన్ని సాధించారు. ప్రపంచంలో ప్రముఖమైన surf క్రీడాకారుల్లో ఒకరిగా తనను నిలుపుకొన్నారు. 2012వ సంవత్సరము Rip Curl Cup-లో పాల్గొనిన మొట్టమొదటి స్త్రీ Surf Bethany.

2016వ సంవత్సరము బేతని 6 సార్లు పెద్దపోటిలో విజయం సాధంచి 6 సార్లు ప్రపంచ చాంపియన్ అయ్యారు. ఈ రోజు బేతని ప్రఖ్యాతిగాంచిన Surf రచయిత మరియు వ్యక్తిత్వవికాశము కలిగిన వక్తగ ప్రఖ్యాతిగాంచిన సాధకులుగా అందరికీ ముఖ్యమైన మార్గదర్శకంగా ఉన్నారు.

దీనిని చదువుచున్న స్నేహితులార, Bethany Hamilton తన యొక్క ఎడమ చేతిని కోల్పోవుటచేత సోలిపోయి, Surf చేయుటను అపకుండ పోరాడి విజయమును చూశారు. ఈ రోజు మనము గొప్పగా చూచే స్థాయిలో ఉన్నారు. మీరు సాధించాలి అనుకునే ఏదో ఒక విషయములో విజయము పొందుకొనలేకున్నారా? సోలి పోయారా? సోలి పోకుండా! పోరాడండి, ప్రయతించండి, విజయము పొందుకొనుటకు ఎదురీదండి. ఒకరోజు విజయమును మీరు పొందుకొనవచ్చును. ఎదురీదుటకు తయారుగా ఉన్నారా Friends!.




# నా యొక్క కోరిక నెరవేరునా?

**నేను 12వ తరగతి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాను. Visual Communication తీసి చదివి మీడియాలో సాధించాలన్నదే నా యొక్క ఆశ. దానిని నా తల్లిదండ్రులు మీడియా వద్దు, Computer Science మాత్రమే చదవాలి అని బలవంతం చేసి నన్ను దానిలో చేర్పించారు. నా తల్లిదండ్రులు బలవంతము చేత నేను అందులో చేరాను. నాకు నచ్చని దానిని ఒకటి నన్ను చదవమంటున్నారు. నేను కళాశాలకు వెళ్ళాలంటే ఇష్టమేలేదు. కాని నాకు మీడియా క్రొత్తవాటిని చేయాలన్నదే నా యొక్క కోరిక మరియు ఆశగానున్నది. నాకు నచ్చని చదువును తీసి చదువవచ్చునా? లేదా నాకు నచ్చిన Course తీసి చదువవచ్చునా? అన్న సంసయాన్నికి సమాదానము దొరుకుతుందా? – రంజిని, తిరుచ్చి.**

ప్రియమైన సహోదరి! మీ యొక్క అంతర్గత వేదన, నచ్చిన చదువుని చదువలేక పోవుచున్నామే అన్న చింత నాకు అర్థమయింది. మీ కల చెదరిపోయిందే అన్న మానసిక వ్యథ, మారని గాయముగా మీ హృదయములో ఉన్నదానిని గ్రహించగలుగుతున్నాము.

'మీ కోరికకు, కలకు అవకాశమివ్వలేదే' అన్న వేదన నా వల్ల గ్రహించనవుతుంది. ఏంజలిన్, మీ యొక్క చింత తల్లిదండ్రులు అర్థంచేసుకోలేదు అన్నదానిని అర్థంచేసుకున్నాను. చాలా సందర్భాలలో పెద్దలు మనయొక్క మంచికొరకే కొన్ని పనులు చేసినను, కొన్ని సందర్భాలలో చదువు అని వచ్చిందంటే వారియొక్క కోరికే నెరవేర్చబడుతుంది.

ఏంజలిన్ మీకు రెండు మార్గములు కలవు. ఒకటి, నాకల చెదరిపోయిందే అని సోలిపోయి B.Sc., Computer Science చదువును సక్రమంగా చదువకుండా తప్పి, చదువుమీద ఆశను వదులుకొని, మీ జీవితము కొరకైన శిఖరమును అందుకొనక పోవచ్చును. రెండవది, దీనిని సవాలుగా తీసికొని B.Sc., Computer Science చదువును శక్తికొలది చదివి, పెద్దవారిని సంతోషపరచి, తరువాత మీ కలను ప్రారంభించవచ్చును.

ఏంజలిన్! మీ పెద్దలు సంతోషముగ నున్నప్పుడు, మీ యొక్క ఆశను కలను పొందుకొనుటకు ముందంజవేయండి. ఒక వేళ వారు చెవి పెట్టి విన్నట్లయితే, మీ యొక్క Visual Communication చదువును చదువుటకు అవకాశముంది. లేదంటే వేరొక

మార్గము కలదు. కోరిన పనిలేదా ఆశపడ్డా చదువు దొరకలేదే అని యవ్వనస్థులు అనేకులుకలరు. వారు దొరికిన చదువును బాగుగా చదివి, తరువాత తమకు నచ్చిన చదువుని ప్రారంభించిన అనేకమంది యవ్వనస్థులు కలరు. కాబట్టి మీరు నిర్ణయం తీసుకొనవలసిన సమయం ఇది. మీ నిర్ణయమే కలను పొందుకొనుటకు దారిచూపును.

## B.Sc., Computer Science విద్యను తప్పించినట్లయితే ఏమి జరుగును?



నచ్చిన కోర్సు చదువుటకు వీలుకాలేదే అన్న చింత మిమ్ములను క్రుంగజేసి, చదువుపైన ఒక విరక్తిని కలిగించవచ్చును.



ఆ విరక్తి కళాశాలకు వెళ్ళుటను తప్పించి చదువును ద్వేషించుటకు దారి చూపిస్తుంది. చివరగా చదువులో కొన్ని ఓటములు చూడటాన్నికి అవకాశముంటుంది.




ప్రస్తుతం మీరు ఆలోచిస్తున్నట్లుగానే, కళాశాలకు వెళ్ళకుండా, Lack of attendance ఏర్పడి, మీరు సెమిస్టరు పరీక్షను వ్రాయలేని స్థితికి తీసుకెళ్ళవచ్చును.



మీరు సరిగ్గా చదవలేదంటే మంచి performance ఉండదు. దీనివల్ల మీ యొక్క రాబోయే జీవితము బాధించబడుటకు అవకాశముంది. Campus Interview వంటి కార్యములలో పాలుపంచుకొనుట, ఉత్తీర్ణత సాధించి ఒక మంచి పదవికో వెళ్ళలేక పోవచ్చును.



ఇందువల్ల ఇంట్లో అనవసరమైన సమస్యలు, చిక్కులు ఏర్పడవచ్చును.

ఇట్లు మీరు చేయునప్పుడు మీ యొక్క ఎదుగుదలను, కలను ఎవరు అడ్డుకోలేరు

## ఒకవేళ B.Sc., చదువును చదువుటకు ప్రారంభిస్తే జరిగే మంచివిషయాలు



కన్నవారి సంతోషముతో ఒక Degreeని చదివి ముగించవచ్చును.



B.Sc., Computer Science బాగా చదివినట్లయితే, Computer Applications Expert కావచ్చును.




ఈ Application Expert అవుటకు మీరు, Visual Communication చదువులో 3D Designing, Illustrator, Photoshop చదువునప్పుడు అందులో Excellentగా అవుటకు ఎక్కువ అవకాశమున్నది.



తరువాత Second Degreeగా మీ కలల చదువు అయినటువంటి Visual Communication చదువును ప్రారంభించవచ్చును. కారణం మీ యొక్క ఒక విధేయత మీ యొక్క తల్లిదండ్రుల యొక్క మనసును మార్చే అవకాశముంది.



ఒకవేళ B.Sc., Computer Science చదువును చదివి ఒక మంచి పనిలో ఉంటూనే, Visual Communication Distance Educationలో ప్రయత్నించవచ్చును.



మీ యొక్క కలల చదువుకు మీరే fees చెల్లించే స్థాయికి ఎదిగిన తరువాత సొంతకాలులో నిలబడి చదువుకొనవచ్చును.



**YOU DO YOUR BEST - GOD WILL DO THE REST**

ఈ B.Sc., Computer Science చదువును ఆశతో చదువుటకు దేవుడు సహాయం చేయును. నచ్చిన పనిని చేయుటకు మనస్సు ఉంటుంది. కాని నచ్చని దానిని చేయవలెనన్న బలవంతం ఉండినందున, దానిని చేయుటకు ఒక సహాయం అవసరం, దానిని యేసుక్రీస్తు అనుగ్రహిస్తారు.

**మిమ్ములను ఒక సాధించే వ్యక్తిగా, మీడియా రంగంలో ఒక తారగా ప్రకాశింపజేయును! ప్రార్థించి అమలుచేయండి!.**

# పాటుపడుట



Make an effort!

Work Hard

ఒక బిడ్డా ప్రాకుసప్పటినుండి తన జీవితపు లక్ష్యాన్ని చేరుకొనువరకు అన్నికార్యాలలోను పాటుపడుట అనే మూలధనం అవసరం. ఆనందం, బాధ, పెరుగుట, తరుగుట కలిగిన మనయొక్క జీవితములో ఎంతవరకు కార్యము పాటుపడకుండా, ఫలితాన్ని ఎదురుచూడటం కుదరదు. ఎన్నికలేని సోదనలు వచ్చుచున్నను. శోధనను తనయొక్క ప్రయత్నము చేత చేధించి సాధిస్తాను. చివరకు సాధకుడిగా మారనవుతుంది.

క్రీడారంగంలో ఎలాగైనా సాధించాలి అన్న కలలతో చాలా ఆటల పోటీలలో కలుసుకొని చివరగా తాను సాధించుటకు బాస్కెట్బాల్ ఆటను ఎంపిక చేశాడు మైకెల్ జోర్డాన్. బాస్కెట్ బాల్ పో"టీలో అద్భుతంగా ఆట్లాడి తన ప్రతిభను పెంచుకొని, తన పాఠశాల తరపున జిల్లా స్థాయిలో ఆట్లాడే క్రీడాకారుల పట్టికలో తన పేరుకూడా ఉంటుందని చాలా కలలతో వేచియున్నాడు. పేరు పట్టికలో తన పేరు లేకుండుట చూచి సోలిపోకుండా తరువాత వచ్చే జిల్లా స్థాయిలో ఆట్లాడుటకు ఎలాగైనా కలుసుకోవాలి అని రాత్రి పగలు చూడకుండా కఠినంగా ప్రయత్నం చేసి ఆట్లాడుటకు ప్రారంభించారు. ఈ సంవత్సరం ఎలాగైనా పేర్ల పట్టికలో తన పేరు వచ్చేస్తుంది అని ఆశతో, కలతో ఉన్న ఆయనకు నిరాశే మిగిలింది, తనయొక్క




కోచ్ దగ్గరికి వెళ్ళి, జిల్లాస్థాయి పోటీలకు ఎందుకు నన్ను ఎంపిక చేయలేదు? అని అడిగినప్పుడు, సీనియర్ విభాగంలో ఆట్లాడుటకు తగిన ఎత్తు నీకు లేదు అని చెప్పి నిరాకరించారు. పెద్ద ఏమార్పుతో ఇంటిముఖం పట్టిన జోర్డాన్ ఆయన యొక్క తల్లిగారి సలహాకు చెవియొగ్గి పాఠశాలలో జూనియర్ విభాగంలో చేరి ఆడుటకు ప్రారంభించారు.

తన యొక్క కఠినమైన ప్రయత్నమువలన జూనియర్ విభాగములో తారా స్థాయి ఆటగాడిగా ఎత్తును పెంచుకొనుటకు అన్ని రకాల ప్రయత్నాలను చేశారు. తన యొక్క కలను నెరవేర్చుటకు ఆయన అన్ని ప్రయత్నాలు ఫలితము ఇచ్చుటకు ఆరంభించింది. జిల్లా రాష్ట్ర మరియు అంతర్జాతీయ పోటీలలో ఆట్లాడి బాస్కెట్ బాల్ పోటీలో (NBA) జెండాను రెపరెపలాడించారు. తన తల్లిగారి సలహాకు



చెవియొగ్గి పాటుపడుటవలనే, Basket ball ఆట ప్రపంచంలో, ఈనాటి వరకు ముందంజ వీరుడుగా ఉంటున్నారు. ఈనాడు చాలా మంది యవ్వనస్థులు తమయొక్క జీవితములో సాధించాలి అని ఆశపడుచున్నారే తప్ప. అభివృద్ధి చెందుటకు ఎటువంటి ప్రయాసము తీసుకొనుటలేదు. "పాటుపడిన వ్యవసాయకుడే మొదట ఫలములలో పాలు పుచ్చుకొనవలసినవాడు" (2 తిమోతి 2:6) అని గ్రంథము చెప్పుచున్నది ఎవరు తమయొక్క జీవితములో అభివృద్ధి చెందుటకు పాటుపడుచున్నారో. వారే విజయము అను ఫలమును రుచిచూడనవుతుంది. మీ యొక్క జీవితములో ఓ ఒక్క విషయము అయినా సరి, మీరు పాటుపడకుండా విజయమును ఎదురుచూచుటకు కాదు.

మనుష్యుడు తన ప్రయాసములో సంతోషముగా ఉండుట దేవుడు తనకు ఇచ్చిన అనుగ్రహము. ఒకసారి పేతురు రాత్రింతా ప్రయాసపడి చేపలు దొరకలేక, ఒంటరిగానున్నప్పుడు యేసు పేతురును చూచి, "...నీవు దోనెను లోతునకు నడిపించి, చేపలు పట్టుటకు మీ వలలు వేయుడని సీమోనుతో చెప్పగా. సీమోను – ఏలినవాడా, రాత్రి అంతయు మేము ప్రయాసపడితిమి గాని మాకేమియు దొరకలేదు; అయినను నీ మాట చొప్పున వలలు వేతునని ఆయనతో చెప్పెను." (లూకా 5:4-5). పేతురును అతనితోనున్నవారందరు తమయొక్క అనుభవము మరియు స్వంత బలమును నమ్మి చేపలను పట్టుటకు ప్రయాసపడినప్పుడు ఏమియు దొరకలేదు. కాని ప్రభువు మాటలను నమ్మి ఆయనను ఆనుకొని, వారు తమయొక్క వలలను వేసినప్పుడు, విస్తారమైన చేపలను పట్టారు.

దీనిద్వారా  మనగ్రంథము గ్రంథము చెప్పుచున్నది. "నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక నీ పూర్ణహృదయముతో యెహోవాయందు నమ్మకముంచుము నీ ప్రవర్తన అంతటియందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము అప్పుడు ఆయన నీ త్రోవలను సరాళము చేయును". (సామెతలు3:5-6). ఒకవేళ మీకు దేవుని యొక్క సలహాలు అర్థంకాకుండా, నమ్మలేకుండినట్లయితే దేవునియొక్క మాటలను అనుమానించకుండా లోబడి అలాగే చేయునప్పుడు మీరు చేసే ఎటువంటి ప్రయాసము వ్యర్థము కానేరదు. కాని మీరు మీ యొక్క జ్ఞానము, అనుభవము, తలాంతులు వీటిని నమ్మి దేవునియొక్క మాటలకు లోబడకుండా పోయినట్లైతే, ఎంత ప్రయాసపడినను దాని ఫలితము మీరు చూడలేరు. యెహోషువ సారథ్యంలో కనాను వైపుకు ఇశ్రాయేలీయులు హాయి పట్టణము వేగు చూచివచ్చి ఈ పట్టాణము చిన్న పట్టణము మనమందరము పోయి యుద్ధం చేయవలసిన అవసరములేదు. రెండువేలు, మూడువేలమంది వెలితే చాలును వారిని తేలికగా జయించవచ్చును అని,



తమయొక్క అనుభవము, జ్ఞానము, స్వంతబలమును నమ్మి యుద్ధమునకు వెళ్ళినందువల్లనే ఘోరపరాభవమును చూశారు. ప్రభువు యొక్క మాటలను నమ్మి వలను విసిరిన పేతురుకు విస్తారమైన చేపలు దొరికెను. తమయొక్క స్వంతబలమును, అనుభవమును నమ్మి పోయిన ఇశ్రాయేలీయులకు ఓటమి మాత్రమే మిగిలింది.

**నాకు ప్రియమైన యవ్వనస్తులారా! మీ యొక్క జీవితములో విజయము సాధించాలి అన్న కోరికలు మాత్రము ఉంటే చాలదు. ఆ ఆలోచనలు నెరవేరునట్లు మీరు ప్రభువునందు ప్రయాసపడవలెను. మీ యొక్క చదువు, వృత్తి, భవిష్యత్తు వీటన్నింటిలోను మీ యొక్క స్వంతబలమును నమ్మి ప్రయాసపడకుండా, ప్రభువైన యేసుయొక్క మాటను నమ్మి దాని ప్రకారము నడుచుకొనునప్పుడు విజయమును పొందుకుంటారు.**



# సిగ్గునొందుటలేదు



"....ఇకమీదట యాకోబు సిగ్గుపడడు ఇకమీదట అతని ముఖము తెల్లబారదు." (యెషయా 29:22) నేను సిగ్గుపరచబడెదనా! దేవుడు ఇచ్చిన వాగ్దానము నెరవేరునా? నెరవేరదా? ఈ పరిస్థితిని చూస్తే నాకు ఏదైనా జరిగి నేను సిగ్గుపరచబడెదనా? అని మీరు కలతచెందియున్నారు? నా కుమారుడా, నాకుమార్తె! ఇక నీవు సిగ్గుపరచబడవు అని ప్రభువు చెప్పుచున్నారు.

"మీ యవమానమునకు ప్రతిగా రెట్టింపు ఘనత నొందుదురు". (యెషయా 61:7) నీవు సిగ్గుపడి చావు ముఖమువలె వంగి నిలబడవలసిన పరిస్థితి రాదు. నీ సిగ్గుకు బదులుగా రెండంతలుగా ఫలితమును ఇచ్చి ఆశీర్వదించును. "నా దేవుడు వాగ్దానము చేసినట్లుగా, నింద అంతా మారి, రెండంతలుగా ఆశీర్వదించెను" అని మీరు సంతోషముతో చెప్పేటంత ఆశీర్వాదమును దేవుడు మీకు అనుగ్రహించుటకు ఇష్టపడుచున్నారు." యోబు యొక్క బంధకమును ప్రభువు మార్చి, అతనికి పూర్వము కలిగియున్న దానికంటె రెండంతలుగా ఆశీర్వదించారు' అని యోబు 42:"10వ వాక్యములో చదువుచున్నాము. సిగ్గుకు బదులుగా రెండంతలుగా ఫలితము యోబుకు వచ్చినట్లుగానే ప్రభువు మీకు కూడా చేస్తారు.

యోబు యొక్క జీవితములో రెండంతలు ఆశీర్వాదము వచ్చుటకు ఏమి కారణము?

## నష్టములలోను ప్రభువును స్తుతించారు.

అన్ని పరిస్థితులలోను ప్రభువును స్తుతించునప్పుడు సిగ్గుకు బదులుగా రెండంతలుగా ఫలితము వస్తుంది. యోబు తనయొక్క నష్టములలోను ప్రభువును స్తుతించినందువల్లనే ఆ ఫలితము కలిగింది. ఒక నష్టము, ఒక సమస్య, ఒక అవమానము, నింద వచ్చునప్పుడు మన యొక్క మానసిక స్థితి ఎలా ఉంది అని దేవుడు మన యొక్క ముఖమును గమనిస్తూనే యున్నారు. యోబు తన స్నేహితులను, పిల్లలను, శరీరసుఖము అన్నింటిని కోల్పోయాడు. ఈ పరిస్థితులలో సొంతవారు, బందువులు, స్నేహితులు అనే అందరూ అవమానించారు. సొంత భార్యకూడ, ఇంకా ఏమి ప్రభువు అని చెప్పుచున్నావు. ప్రభువును దూషించి ప్రాణమును వదులు అని చెప్పుచున్నది. అవమానపడిన స్థితిలోను, ముఖము మరణించిన స్థితిలోను, యోబు దీనంగా నిలబడిన స్థితిలోను యోబు యొక్క స్నేహితులు ఇదరు యోబుయొక్క నోటినుండి ఏమి మాట వచ్చునని యోబు యొక్క ముఖమును గమనించారు.



"....యెహోవా ఇచ్చెను యెహోవా తీసికొని పోయెను, యెహోవా నామమునకు స్తుతి కలుగునుగాక. ఈ సంగతులలో ఏ విషయమందును యోబు ఏ పాపమును చేయలేదు, దేవుడు అన్యాయము చేసెనని చెప్పలేదు". (యోబు1:21,22) అని గ్రంథము చెప్పుచున్నది ఇదే దేవుడు యోబుని రెండంతలుగా ఆశీర్వదించుటకు కారణము. విజయము వచ్చునప్పుడంతా ప్రభువును పొగడుతాము, దేవుడిని మహిమ పరుస్తాము. కాని ఒకటి కోల్పోవడం, ఒక సమస్యనో వచ్చినట్లయితే మనలను నీతిమంతులుగాను, దేవుడిని దోషిగా నిలబెట్టి మనము ఆయనకు విరోధముగా సణుగుతాము, మనము సణుగునప్పుడు సాతాను సంతోషపడుతాడు. ప్రభువు దు:ఖపడి మనవలన సిగ్గుపడతారు.

ఏమి నష్టము వచ్చినను, ఎటువంటి నింద, ఇక్కట్లు,

అవమానములు, పాట్లు వచ్చినను, నా యేసు మంచివారు, ఏ రోజుకూడా నాకు హాని చేయరు. ప్రభువుకు స్తోత్రము అని మీరు స్తుతించునప్పుడు రెండంతలు ఆశీర్వాదమును యేసు ప్రభువు ద్వారా ఇవ్వబడుతుంది. 'అన్ని విషయములలోను మీరు స్తోత్రము చెల్లించండి' (1 థెస్స 5:18) అని వాక్యము చెప్పుచున్నది.

## నష్టాలలోను ప్రభువును విశ్వసించండి

"ఇదిగో ఆయన నన్ను చంపినను, నేను ఆయన కొరకు కనిపెట్టుచున్నాను." (యోబు 14:15) అని యోబు చెప్పుచున్నారు. "అయితే నా విమోచకుడు సజీవుడనియు, తరువాత ఆయన భూమిమీద నిలుచుననియు నేనెరుగుదును." (యోబు 19:25) అదే యోబు యొక్క విశ్వాసము. "నీవు సమస్తక్రియలు చేయగలవనియు నీవు ఉద్దేశించినది ఏదియు నిష్ఫలము కానేరదనియు నేనిప్పుడు తెలిసికొంటిని." (యోబు 42:2) నా కొరకు దేనినైనను చేయగలరు అని దానిని ఎరిగియున్నాను.ఈ పరిస్థితిని మార్చండి, ఈ కీడును మార్చండి, ప్రభువు నన్నురెండంతలుగా ఆశీర్వదించి, హెచ్చించును, ఆయన అన్నింటిని చేయుటకు సమర్థుడు. ఆయన చేయునది ఎవడును ఆపలేడు అనునది నేను ఎరిగియున్నాను అని విశ్వాసమును తెలియజేయండి.




మీరు ఎందుకు సోలిపోవుచున్నారు. విశ్వాసమును బయలుపరచండి, విశ్వాసములో స్థిరంగా ఉండండి. విశ్వాసమే లోకాన్ని జయించే జయము, ఏ రోజుకూడా విశ్వాసము నుండి కదలకుండా ఉండండి. నన్ను చంపివేసినను ఆయనపైన నమ్మకముతో ఉంటాను అని యోబు చెప్పుచున్నారు. విశ్వసించే మీకు అవమానమునకు బదులుగా రెండంతలుగా ఫలితము దక్కుతుంది. ఇక మీరు ఎన్నటికి సిగ్గునొందరు.

## నష్టాలలో స్నేహితుల కొరకు ప్రార్థన చేశారు.

యోబు తన విడుదలకొరకు, స్వస్థతకొరకు ప్రార్థించలేదు. ఆయన లోపాలను ఎత్తి చూపిన స్నేహితులకొరకు ప్రార్థించారు. మీమీద నాకు కోపం వస్తుంది, మీరు మీ మాటల ద్వార నన్ను దుఃఖపెడుతున్నారు 'యోబు 42:7)వ వాక్యములో చదువుచున్నాము. యోబు స్నేహితులు మాట్లాడే మాటలు దేవుడిని దుఃఖపరచింది. మీరు మీ నోటి ద్వారా పాపము చేశారు. నేను మిమ్ములను క్షమించాలి అంటే, యోబు ప్రార్థించాలి అని చెప్పుచున్నారు. "మేము పాపము చేశాము, మా పైన దేవుడికి కోపము వచ్చేసింది. నీవు ప్రార్థించినట్లయితే దేవుడు మాపై కనికరము చూపును, అందువల్ల మాకొరకు నీవు ప్రార్థన చెయ్యి" యోబు వద్దకు వచ్చున్నారు.

ఆయన అవమానము మధ్యలో, నిందల మధ్యలో, రోగము మధ్యలో ఉన్నప్పుడు, తనకొరకు ప్రార్థించకుండా, స్నేహితుల కొరకు చేసిన ప్రార్థనను విని, దేవుడు వారిని క్షమించాడు. ఈ ప్రపంచములో, మన దేశములోమంత్రవాదము చేయుట, మనుష్యులను దేవుడిగ మ్రొక్కుట అని వేద, దుఃఖపరచేటువంటి అనేక విషయములు ప్రజలు చేయుచున్నారు.

ప్రభువా, వారు తెలియకుండా చేయుచున్నారు, వారిని క్షమించి, మా ప్రజలను దీవించండి అని వారి కొరకు భారముతో ప్రార్థించునప్పుడు, దేవుడు వారిని క్షమించి వారిని కూడా రక్షిస్తారు. మీకు కూడ ఒక స్వస్థత కలుగుతుంది.



ప్రియమైన యవ్వనస్థులారా! "యోబువలె నేను కూడ మిమ్మును స్తుతిస్తాను, విశ్వసిస్తాను, మరొకరికొరకు ప్రార్థిస్తాను" అని మిమ్మును అర్పించుకొనండి. సిగ్గుకు బదులుగా రెండంతలుగా ప్రతిఫలము దక్కుతుంది. మీరు ఇకనెన్నటికి సిగ్గు నొందరు!.

# ప్రార్థించే

## పర్యావరణము

- లోకములో అధికముగా వాయుకాలుష్యము కలిగిన 30 నగరాలలో 21 నగరాలు భారతదేశములో కలదు.
- పారిశ్రామిక వ్యర్థాలవలన 51% వాయుకాలుష్యము ఏర్పడుచున్నది.
- వాహనాల ద్వారా 27% వాయు కాలుష్యము ఏర్పడుచున్నది.
- గాలి కలుషితమవడము ద్వారా సుమారు 12 లక్షల మంది మరణిస్తారు.



### ప్రార్థనా అంశములు

1. పర్యావరణ శాఖ మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ మరియు పారిశ్రామిక వర్తకశాఖ మంత్రి శ్రీ పియూష్ గోయల్ వారికొరకు దేవుడు మంచి జ్ఞానము, భద్రత కల్పించవలసిందిగా ప్రార్థిద్దాం.

2. ప్రకృతి మరియు పర్యావరణమును బాధించేటువంటి ఏ చట్టమునైనను ప్రభుత్వము తీసుకొని రాకుండునట్లు ప్రార్థిద్దాం.

3. పరిశ్రమలనుండి చట్ట విరోధముగా విడుదలయ్యే వ్యర్థాలు మరియు పొగల ద్వార, నీటి నిల్వాలు మరియు శ్వాసించే గాలి కాలుష్యమవుటను అడ్డుకొనుటకు, ప్రభుత్వము తగిన చర్యలను తీసుకొనుటకు ప్రార్థిద్దాం.

4. వాయు కాలుష్యమువలన కలిగే రోగాలు మరియు మరణాలు జరగకుండా, ప్రజలకు మంచి ప్రకృతి వాతావరణము కలుగునట్లు ప్రార్థిద్దాం.

5. ఇండియాలో వాయు కాలుష్యము ఏర్పడకుండా కాపాడబడునట్లు అధికంగా కాలుష్యం విడుదలచేసే పరిశ్రమల మీద ప్రభుత్వము తగిన చర్య తీసుకొనునట్లు ప్రార్థించుదాం.

## విద్యారంగం

- భారతదేశంలో 14 లక్షల పాఠశాలలు, 410 అంతర్జాతీయ పాఠశాలలు ఉన్నాయి.
- భారతదేశంలో 900 విశ్వవిద్యాలయాలు, 40,000 కళాశాలలు ఉన్నాయి.
- ఇందులో సుమారు 32 కోట్లమంది విద్యార్థినీ, విద్యార్థులు చదువుచున్నారు.
- భారతదేశంలో 6 వయసు మొదలుకొని, 14 సంవత్సరల వయసు వరకు బాల, బలికలు సుమారు 3.5 కోట్ల మంది పాఠశాలకు వెళ్ళుటలేదు.
- ఇందులో 5 సంవత్సరాలు మొదలుకొని 9 సంవత్సరాల వయసు వరకు 53% ఆడపిల్లలు చదువుకునే జ్ఞానమ లేకున్నారు.
- భారతదేశంలో 60% పాఠశాలలు 1 నుండి 5 వ తరగతివరకు సరాసరి 2 ఉపాధ్యాయులకు తక్కువగానే ఉన్నారు.

### ప్రార్థనా అంశములు

1. జూన్ నెల పాఠశాలలు తెరచి పాఠశాలలకు వెళ్ళే ప్రతి ఒక్క పాఠశాల భద్రతకొరకు ప్రార్థిద్దాం.

2. పాఠశాలలో తగిన ఉపాధ్యాయులు నియమింపబడి, నాణ్యమైన విద్యను అందించుటకొరకు ప్రార్థిద్దాం.

3. భారతదేశములో పాఠశాలకు వెళ్ళని సుమారు 3.5 కోట్లమంది బాల, బాలికలు విద్యనభ్యసించుటకు ప్రభుత్వము తగిన చర్యలు తీసుకొనుటకు ప్రార్థించుదాం.

4. పాఠశాలలు క్రమబద్ధీకరించబడవలెను, పాఠశాలలో విద్యార్థులకు విద్యాసౌకర్యాలు కల్పించాలని ప్రార్థిద్దాం.

5. విద్యకొరకైన చందాలు కట్టలేక నాణ్యమైన విద్యను అభ్యసించలేని విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం అందించుటకొరకు ప్రార్థిద్దాం.

# హస్తముతో

జూన్ 2023

## వ్యవసాయము



- భారతదేశములో సుమారు 11.8 కోట్ల వ్యవసాయాన్నికి చెందిన కార్మికులు 3.6 కోట్ల మంది ఉన్నారు.
- దాదాపు 39.4 కోట్ల ఎకరాల వ్యవసాయ భూమి ఉంది, రైతులు సుమారు ఒక లక్ష రూపాయల వరకు అప్పులున్నారు.
- ఒక సంవత్సరములో సుమారు 11 వేలనుండి 12 వేల మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.
- భారతదేశంలో ఒక రోజులో 31 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.
- భరతదేశంలో సుమారు 1500 టన్నుల ధాన్యములు వృద్ధా అగుచున్నది.

### ప్రార్థనా అంశములు

1. భారతదేశంలో వ్యవసాయం చేయు ప్రతి ఒక రైతు, వ్యవసాయ భూమి యొక్క ఆశీర్వాదము కొరకు ప్రార్థిద్ధాం.

2. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులు దాని నుండి విడుదల పొందుటకొరకు, అప్పులను తిరిగి చెల్లించుటకు ద్వారములు తెరచుటకును ప్రార్థిద్ధాం.

3. అప్పుల బాదల వల్ల, వ్యవసాయంలో నష్టపోయినందువల్ల ఆత్మహత్యలు చేసుకొన్ని మరణించే విశ్వాసుల కన్నులు తెరవబడుటకు ప్రార్థిద్ధాం.

4. వ్యవసాయమును నమ్మి పంటలు పండించె రైతుల దీవెనలకొరకు ప్రార్థిద్ధాం.

5. ధ్యానములు వృద్ధాకాఉండా, ప్రభుత్వం మంచి గిడ్డంగులను ఏర్పాటుచేసి, దాన్యములను నిల్వచేయాలి.

## మానసిక ఒత్తిడి

- భారతదేశంలో సుమారు 56 మిలియన్ల మంది ఒత్తిడితో బాధపడుతున్నారు.
- ప్రతిసంవత్సరము 2 లక్షలమంది మానసిక ఒత్తిడితో ఆత్మహత్య చేసుకుంటున్నారు.
- అంతర్జాతీయ పరిశోధన సంస్థ భారతదేశంలో 1 లక్షమందికి గాను 3 మానసిక వైద్యులు మాత్రమే ఉన్నారు.
- భారతదేశంలో 15 సంవత్సరాలు మొదలుకొని 24 సంవత్సరములలోగల 7 మందిలో ఒకరి మానసిక ఒత్తిడితో బాధింపబడి ఏ ఒక్క కార్యమును చేయుటకు ఆసక్తిచూపుటలేదు.



### ప్రార్థనాంశములు

1. మానసిక ఒత్తిడితో బాదింపబడిన 56 మిలియన్ల మంది విడుదల పొంది, తమ జీవితమును సంతోషముతో గడుపుటకు ప్రార్థిద్ధాం.

2. మానసిక ఒత్తిడివల్ల బాదింపబడినవారు తప్పుడు నిర్ణయాలను తీసుకోకుండా ఉండుటకొరకు ప్రార్థిద్ధాం.

3. మానసిక ఒత్తిడితో బాధింపబడినవారికి చికిత్స చేయుటకు సరిపడ మానసిక వైద్యులు నియమింపబడుటకు ప్రార్థిద్ధాం.

4. యువ తరాన్ని అధికముగా దెబ్బతీసి, తమయొక్క భవిష్యత్తును ప్రశ్నార్థకంగా, మార్చుటకు సాతాను రచించే ప్రణాళికలను అబద్ధమవుటకు ప్రార్థిద్ధాం.

5. మానసిక ఒత్తిడిలో బాధింపబడినవారికి మంచి సలహాలను ఇచ్చే కేంద్రాలను, కౌన్సిలర్లు నియమింపబడుటకు ప్రార్థిద్ధాం.



## సీమోను పేతురు

యేసు గెన్నెసరేతు సముద్రం దగ్గర నిలబడియున్నప్పుడు, వాక్యమును వినుటకు ఆసక్తితో ప్రజలు యేసువద్దకు వచ్చారు. సముద్రము దగ్గర వలలను కడుగుచున్న సీమోను పేతురుయొక్క ఓడను అడిగి తీసుకొని, ఆ ఓడలో ఎక్కి నిల్చుకొని ప్రజలకు వాక్యాన్ని బోధించారు. ప్రసంగం అయిన తరువాత సీమోను పేతురును చూచి, లోతుకి తీసుకొని పోయి మీ యొక్క వలలను వేయండి అన్నారు. పేతురు తరతరాలుగా జాలరి వృత్తిని చేసేవారు. ఎక్కడ, ఎప్పుడు, ఏ స్థలములో చేపలు ఉండును అని బాగా తెలిసిన వ్యక్తి. రాత్రంగా ప్రయాసపడి ఒక చేపను కూడా అతను పట్టలేకపోయాడు. దీనిని ఎరిగి యేసు లోతులో వేయండి అని అన్నారు. "సీమోను – ఏలినవాడా, రాత్రి అంతయు మేము ప్రయాసపడితిమి గాని మాకేమియు దొరకలేదు; అయినను నీ మాట చొప్పున వలలు వేతునని ఆయనతో చెప్పెను". (లూకా 5:5). జరిగింది ఏమిటో మీకు తెలుసునా? దేవుడు చెప్పిన వాక్యమునకు లోబడుట వలన. "వారాలాగు చేసి విస్తారమైన చేపలు పట్టిరి, అందుచేత వారి వలలు పిగిలిపోవుచుండగా." (లూకా 5:1-6)

**ప్రియమైన యువకులారా! మనయొక్క ప్రయాసములు, అనుభవములు ద్వారాకానిది దేవుని ద్వారా అవుతుంది. ప్రభువు వాక్యమునకు లోబడునప్పుడు ఆయన మన ప్రయాసమును దీవించును!.**

## హాగరు

శారయికి సంతానము లేని కారణముగా, తొందరపడి బానిసయైనటువంటి హాగరును అబ్రాహామును భార్యగా ఇచ్చింది. అబ్రాహాముద్వారా హాగరు వర్భవతి అయినది. దీని వల్ల హాగరు తన యజమానురాలిని చిన్నచూపు చూసింది. దీనిని శారయి తట్టుకోలేకపోయింది, బానిసను క్రూరంగా హింసించింది, హాగరు అన్నింటికి వదిలి వేసి ఎడారికి పారిపోయింది దేవుని దూత హాగరును ఎడారిలో కలుసుకొని ఆమెను విచారించినప్పుడు, నేను నా యజమానురాలిని వదలి పారిపోవుచున్నాను అని చెప్పింది. ప్రభువు దూత నీవు నీ యజమానురాలియొద్దకు మరల పోయి, ఆమెకు లోబడి యుండుమని ఆమెతో చెప్పి పంపించింది. ఆమె గర్భవతిగా నుండుటవలన ఆమె ప్రయాసమును ప్రభువు చూచుచున్నారు. ఆమెకు పుట్టబోయే బిడ్డకు ఇశ్మాయేలు అని పేరును ఇచ్చారు. (ఆదికాండము 16వ అధ్యాయము).



**ప్రియమైన యవ్వనస్థులారా! ఈ రోజు మీరుకూడ హాగరువలె ఏదోఒక విషయములో ప్రయాసపడుచున్నారా? ప్రభువు వద్ద లోబడి యుండినట్లయితే, మీ యొక్క ప్రయాసమును ప్రభువు చూచి మీకు తగిన ప్రతిఫలమునునుగ్రహించును!.**

## అకుల, ప్రిస్కిల్ల



అకుల, ప్రిస్కిల్ల పౌలుగారి ప్రత్యేకమైన స్నేహితులు, వీరు పౌలుకొరకు అనేక సహాయములు చేశారు. వీరు రోమాలో నివసించినవారు. రోమానగరంలో ఏర్పడిన ఒక చట్టము వలన అక్కడనుండి బయలువెళ్ళి కొరింథు పట్టణములో నివసించారు. (అపోస్తలుల 18:2) పౌలు పట్టణములు పౌలు పరిచర్య చేయుటకు వచ్చినప్పుడు, వారితో కూడ కలిసి గుడారమును తయారు చేసే పనిని చేయుచు వచ్చారు. "క్రీస్తు యేసునందు నా జతపనివారు" అని వీరి గురించి పౌలు అనుచున్నారు. జతపనివారు మాత్రమే కాదు, అధికముగా పరిచర్య చేసినవారు. పౌలు ప్రాణమును కాపాడుటకొరకు వీరు చాలా ఆపదలు ఎదుర్కొన్నారు. ఉపద్రవములు, పోరాటములు వంటివాటి మధ్యలోను వారు పౌలుకు అండగ ఉండి పౌలు ప్రాణము కాపాడుటకు అత్యధికముగా ప్రయాసపడినారు. కొరింథు పట్టణములో పరిచర్య చేయుటకు ప్రారంభించినప్పుడు, చాలా వ్యతిరేకత ఏర్పడినప్పుడు, పౌలుకు ఆశ్రయం కల్పించి పౌలును తమతో చేర్చుకొన్నారు.

**పియమైన యవ్వనస్థులారా! ఈ దంపతులను చూడండి. ఒక సేవకుడిని ప్రాణమును కాపాడుట కొరకు తమ ప్రాణములను పణంగా పెట్టైన సరే కాపాడాలి అని ప్రయాసపడినట్లుగా. మీరు ఈ రోజు ఉపద్రవములు, పాట్లు మధ్యలో పరిచర్య చేయుటకు కష్టాలలో ఉండే పరిచర్యలకొరకు ఏదైన ప్రయాసము చేయుచున్నారా?**

## మార్త

బెతానియాలో నివసించే మార్తా, మరియ, లాజరు వద్దకు యేసు వచ్చారు. యేసు వీరి కుటుంబాన్ని మిక్కిలిగా ప్రేమించారు. మార్తా ఇంటి పనులలో మిక్కిలి బాధ్యత కలదిగా ఉన్నింది. యేసు వచ్చినప్పుడు, ఆయన ఉత్సాహముగా ఆహ్వానిస్తుంది. ఆయనకు సేవ చేయాలని ప్రయాసపడుతుంది. యేసయ్యను బాగ చూసుకోవాలి, మరొక వైపు రుచికరమైన వంటలను వండాలి అని ఉత్సాహంతో పనిచేయుచున్నప్పుడు. 'నేను ఇంత ప్రయాసపడి పనిచేయుచున్నాను, ఏ పని చేయకుండా ప్రభువు మాట వినుచున్నదే అని తన సహోదరి గురించి యేసయ్య వద్ద చాడిచెప్తుంది. నా సహోదరి నన్ను ఒంటరిగా పనిచేయుటకు వదిలివేసిన దానిని మీరు చూచుటలేదా? నాకు సహాయము చేయులాగున ఆమెతో చెప్పండి (లూకా 10:40) అని కఠినమైన మాటలను తనయొక కోపాని బయలుపరుస్తుంది. కాని యేసు, నీవు ఎక్కువ పనులను ముందుంచుకొని ప్రయాసపడుచున్నావు, కొంచెం ఉండిన చాలును అని మరియ మిక్కిలి విలువైనది తెలుసుకొనినది. అది ఆమె యొద్దనుండి తీసివేయబడదని చెప్పారు. (లూకా 10:41,42)

**ప్రియమైన యవ్వనస్థులారా! మార్తావలె, అన్ని కార్యములలోను ప్రయాసపడుట కన్నా. మరియ వలె మంచి పనికొరకు పూర్తి ప్రయాసమును ఇచ్చునప్పుడు. మిక్కిలి శ్రేష్టమైన భాగమును మీరు పొందుకొనవచ్చును!.**






# కన్నులు!

ప్రభువైన దేవుడు మనిషిని భూమియొక్క మట్టినుండి నిర్మించి ఆయనలో జీవాత్మను నింపెను (ఆదికాండము 2:7). దేవుడు తన చిత్తానుసారము సృష్టించిన మనిషి యొక్క ప్రతిఒక్క అవయవము ప్రత్యేకమైనది. శరీరములో అవయవములు చాలా ఉండినను అవి అన్నికూడా ఒకే శరీరమునకు తమ పనిని చేయుచున్నది (1 కొరింథీ 12:18-22). మనిషి యొక్క శరీరములో గల అవయవములు అతనియొక్క ఆత్మీయ జీవితము ఎదుగుదలకు లేదా తగ్గుదలకు ఒక కారణముగా ఉన్నది. అందుకే యేసు మనిషి యొక్క పూర్తి శరీరము నరకములో త్రోయబడుటకన్నా ఏదైన ఒక అవయవమును గూర్చిన కొన్ని ఆసక్తికరమైన విషయములను మన ఆత్మీయ జీవితములో దాని పాత్ర గురించి కొంచెం ధ్యానించుకుందాం.

దేవుడు సృష్టించిన, కొండ లోయప్రాంతములు స్థలములయొక్క అందమును చూచి ఆనందించుట, వాటి అందమును ఇంతవరకు చూచి ఆనందించుటకు అవుతుంది అని ఆశ్చర్యపడ్డారా? దేవుని యొక్క సృష్టిలో ప్రముఖమైన దృశ్యాలను మనిషి చూచి అనుభూతి చెందడానికి ముఖ్యమైన అవయవము కన్ను. మనిషికి రెండు కన్నులుండి అవి ఒకే దృశ్యాన్ని ఒకే త్రిమితీయ చిత్రాన్ని చూచుటకు సహాయపడుతుంది.

దీనిని Binocular Vision అని పిలువబడుతుంది. ఒక కన్ను పరిమాణము 24.2 mm x 22.0 – 24.8mm మానవుని కంటిలో 1/6 వ వంతు బాగములో కార్నియా, 5/6వ వంతు Sclera (రేటీనా) కలదు. ఈ రెండు భాగాల మధ్య lens (కటకం)కలదు. కన్నులు ఉత్పత్తిలో Vitamin A నిండుకొనిన Retina కలదు. కాబట్టి కన్నుల ఆరోగ్యమునకు Vitamin A అధికముగా గల ఆకుకూరలు, క్యారట్ మొదలైనవాటిని తీసుకోవాలి అని చెబుతున్నారు.



Cornea మరియు lens కు మధ్యలో aqueous humour అనేటువంటి ద్రవము lens మరియు Retina కు మధ్యలో Vitreous humour అనేటువంటి ద్రవము కలదు. మనిషి కన్నుల యొక్క రంగు దానియొక్క irisను (కండరాల భాగం) ఆధారపడి ఉంటుంది. Iris నలుపు, పచ్చ, నీలము, గోధుమ రంగు అని చాలా రంగులలో ఉంటుంది. దీనికి కారణము Melanin అనేటువంటి పిగ్మెంటేషన్ కారణము. భారతీయులు మాత్రమే నలుపురంగు కన్నులు కలవారుగా వున్నారు. ఒక వస్తువును చూచునప్పుడు దానినుండి వెలుగు Corneaలో తగిలి తరువాత aqueous humourలో చొరబడి pupil (irisకు మధ్యలోగల రంధ్రం) గుండా lensలో కాంతి విక్షేపణంలోకి vitreous humourలో చొరబడి Retinaలో చేరుతుంది. తరువాత ఇది, Visual Impulseగా మారి Optic nerve అనబడే నరము ద్వారా మూలమూలలకు occipital lobeలో గల Visual Cortexకి చేరుతుంది. ఈ విధంగానే మనిషి యొక్క కన్నులు వెలుగు యొక్క సహాయముతో వస్తువుల యొక్క రూపమును క్షణములో పటము తీయడము ద్వారా గ్రహించనవుతుంది. Lacrimal glands మరియు Melbomian glans నుండి ఊరే నీరు కన్నులను శుభ్రపరచుటకు, భావాలను వ్యక్తీకరించడానికి సహాయపడుతుంది.

## సరే, ఇక మీ ఆత్మీయ జీవితములో కన్నుల యొక్క ప్రాముఖ్యమును చూచెదము



Compilation: Helena

చూపులు లేని మనుష్యులు కూడా యేసును కనుగొన్నట్లయితే నిత్య జీవము కొరకైన మార్గమును కనుగొనెదరు. పరమాత్ముని ఉన్నతమైన సృష్టిని కనుగొని ఆయనను మహిమ పరచుటకు అవకాశము పొందుకొనిన మనలో ఎంతమంది నిత్యజీవము కొరకైన మార్గమును (యోహాను 14:6) కనుగొన్నాము?


పాత నిబంధనగ్రంథములో వ్యభిచారము చేయకుందువుగాక అని దేవుడు తనయొక్క జనులకు ఆజ్ఞాపించియున్నాడు. కాని క్రొత్త నిబంధనలో యేసయ్య "…..ఒక స్త్రీని మోహపుచూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తమ హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసినవాడగును." అనెను (మత్తయి 5:28). ఇది మనయొక్క కంటికి ఎదురుగా వచ్చే వ్యక్తినో లేక ఒక వ్యక్తినో చూచునప్పుడు, మన చూపులో పరిశుద్ధత అవసరమని ఆజ్ఞాపింపుచున్నది. చూపులో పరిశుద్ధత అనేది ఇచ్చకముతో కూడ కలిగిన చూపుగ విశదీకరించుట మాత్రమేకాదు. దేవుని యొక్క కొలకర్రలో మంచి చూపు ( సామెతలు 21:4, సామెతలు 30:13) ఎదుటివారిని చిన్నచూపు చూసే చూపు కూడ పాపమే (ఆదికాండము 29:31). దేవుని యొక్క కన్నులు దావీదును ఇష్టానుసారమైన వాడిగా చూచెను.

దావీదు దేవుని ఆజ్ఞలను దాటి పాపము చేసినను. (2 సమూయేలు 11) నాతాను ద్వారా గ్రహింపబడినప్పుడు నిజముగా మారుమనస్సు పొంది నిజముగా దేవుని చూచి మారుమనస్సు పొందారు. (కీర్తనలు 51). అతను దేవుని చిత్తమైనది అన్నింటిని చేసిన నిమిత్తము దేవుని యొక్క ప్రజలమీద ఆయన కలిగియున్న నిజమైన ప్రేమనిమిత్తము, దేవుడు అతనిని గూర్చి సాక్ష్యాన్ని ఇచ్చి అతని యొక్క సంతతిలో ఇశ్రాయేలు యొక్క రక్షకుడు యేసును ఉదయయింపజేసెను (1 రాజులు 15:5, అపోస్తలు 13:22,23)

**దేవుడు మనలను చూచునప్పుడు, మన యొక్క బాహ్యాస్వరూపమే కాదు, అంతర్గత మనిషి (హృదయము, ఆలోచన) ఆయన యొక్క కన్నులకు ముందుగా పరిశుద్ధమైనదిగాను, ప్రియమైనదిగాను ఉండవలెను అనుటకు ప్రతిరోజు ప్రయాసపడవలెను.**

**కన్నులను పరిశుద్ధముగా కాపాడుకొనవలెను**







# నిబంధనలు వాగ్దానములు

ప్రియమైన తమ్ముడు, చెల్లెళ్ళు! మరొక్క క్రొత్త నెలలో మిమ్ములను కలుసుకొనజేసిన గొప్ప దేవుడిని మనస్ఫూర్తిగా స్తుతిస్తున్నాను. పరీక్ష ఫలితాలు వచ్చి ఉంటాయని నమ్ముచున్నాను. క్రొత్త పాఠశాలలోను, కళాశాలలోను చేరుటకు తీవ్రముగా ప్రయత్నాలు చేస్తుండవచ్చు. అభినందనలు! మీ ప్రయత్నములను దేవుడు సఫలము చేయునుగాక! నిబందనలు – వాగ్దానములు అనే ఈ వరుసలో ఈ నెల నాయకుడు లోతు.

## లోతు

### ప్రాణము కాపాడుకొనుటకు పరిగెత్తు


లోతు అనేటువంటి పేరుకు దాచబడినవాడు లేదా తెర అని అర్థం. ఇతను అబ్రాహాము సహోదరుడైనటువంటి హారాను యొక్క కుమారుడు. తన భార్య ఇద్దరు కుమార్తెలతో సొదొమా నగరములో నివసించుచుండెను.

“సొదొమ మనుష్యులు దుష్టులును యెహోవా దృష్టికి బహు పాపులునై యుండిరి”. (ఆదికాండము 13:13) “......సొదొమ గొమొఱ్ఱాలను గూర్చిన మొర అగొప్పది గనుకను వాటి పాపము బహు భారమైనది గనుకను”. (ఆదికాండము 18:20). ప్రభువు ఈ పట్టణములను నాశనము చేయుటకు ఉద్దేశముగలవాడాయెను. (ఆదికాండము 19:13) వీరు యవ్వనులు మొదలుకొని వృద్ధులు మొండి ప్రజలు పాపమునకు బయపడనివారు. పాపపు ఇచ్ఛకములో శిఖరాగ్రమున జీవించినవారు. (ఆదికాండము 19:5). కాని భయంకరమైన ప్రజలలోనుండి, ప్రభువు నీతిమంతుడైనటువంటి (2 పేతురు 2:8) లోతు యొక్క కుటుంబమును కాపాడి రక్షించుటకు కోరెను.

సొదొమకు ప్రభువు ద్వారా పంపబడిన దూతలు, లోతు యొక్క కుటుంబస్తులను చేతులను పట్టుకొని, పట్టణమునకు వెలుపల తీసుకొని వచ్చి, నీవు ప్రాణాలతో బ్రతుకవలెనంటే 1.పరుగెత్తు 2. వెనుకతిరిగి చూడకు. 3. ఎక్కడ నిలబడకూడదు. అన్నటువంటి మూడు ఆజ్ఞలను ఇచ్చాడు. లోతుయొక్క కుటుంబస్తులు ప్రాణాలు కాపాడుకొనుటకు పరుగెత్తారు. లోతు యొక్క భార్య, తాము జీవించిన ఆ పట్టణమునకు ఏమి జరుగుతుందని వెనుతిరిగి చూసి, మరుక్షణము ఉప్పుస్తంభమాయెను. లోతు తన ఇద్దరు కుమార్తెలతో ఎక్కడా నిలబడకుండా, వెనుక చూడకుండా పరుగెత్తి ప్రాణాలు కాపాడుకున్నారు. లోతుయొక్క జీవితము మనకు చెప్పేదేమి?

### కన్నుల ఇచ్ఛ


లోతు తన పెద్దనాన్న అయినటువంటి అబ్రాహాముతో కనాను దేశములో నివసించుచుండెను. వీరి యొక్క ఆస్తి మిక్కిలి ఎక్కువగా ఉండుట చేత. వారు ఒకే స్థలములో నివసించుటకు స్థలము చాలకపోయెను. అందుచేత ఇద్దరు విడిపోవుటకు సిద్ధపడ్డారు. లోతు తన కన్నులను ఎత్తి చూచి, యొర్దను



నదియొక్క ఇరువైపుల గల స్థలము పూర్తిగా నీళ్లుపారుదల ఉండుటను గమనించాడు. అది దేవుని యొక తోటవలె (ఆది 13:10) ఉన్నది. అని తన చూపునకు రమ్యముగా కనబడుటవలన, తూర్పునకు ప్రయాణము చేసి, సొదొమాకు దగ్గరలో గుడారము వేసుకొనెను.

లోతు "ప్రభువే, నన్ను ఇంతవరకు మీరే నన్ను నడిపించారు, ఇప్పుడు నేను ఏ స్థలమునకు వెళ్ళాలి, ఎక్కడ నివసించాలి అని ప్రభువైన దేవుని వద్ద సలహాను అడుగలేదు! బదులుగా తన కన్నులకు పచ్చగా ఉన్నటువంటి ప్రాంతమును తానే ఎంచుకొన్నాడు. కాని అది పాపము నిండుకొనిన స్థలముగానున్నది.

ప్రియమైన నా పిల్లలారా! ఈ యవ్వనరోజులలో చూసే స్థలమంత పచ్చగా ఉన్నదానివలె ఉండును. దేనిని కన్నులతో చూసి నిర్ణయించవద్దు. చివరిలో నీ యొక్క ఎంపిక తప్పుగా పోవచ్చును.



ప్రేమ అనే మాయ వలలో చిక్కుకొనవద్దు. నీ కన్నులకు ఆ యవ్వనస్థుడు, ఆస్థిపరుడుగా, అందగాడుగ, నవ్వుతూ మాట్లాడించే వాడిగాను, నిన్ను చివరివరకు ప్రేమించేవాడుగా అనిపించును. ప్రతి రోజు బైక్లోనే, కారులోనో రావచ్చును. ఖరీదైన వస్తువులను ఉపయోగించవచ్చును. ఆస్థిపరుడు నన్ను బాగా చూసుకొంటాడు అని తలంచి తొట్రుపడవద్దు. ఎవరిని గ్రుడ్డిగా నమ్మి, నీ జీవితము పోగొట్టుకొన్వద్దు. నీవు కన్నులు తెరచుకొనునప్పుడు, నీవు ఆదరణకోల్పోయిన దానివలె వీధిలో నిలబడుకొని యుండెదవు. నీ జీవితము ప్రశ్నర్థకంగా మారిపోవును. కుమార్తె నీ తల్లిదండ్రులు నీ గురించి, ఒక పెద్ద కలతో వేచియున్నారు. వారియొక్క ఆశను భంగపరచి, అవమానించి, తలదింపును కలిగించవద్దు.

నీ చదువు, ఉద్యోగము, వివాహము వంటి నీ కార్యములు ఏదైనను, మాట్లాడే దేవుడైనటువంటి ప్రభువైనటువంటి యేసు వద్ద "యేసయ్యా నేను ఏ Group తీసుకొనవలెను. ఏ కళాశాలలో చేరాలి. విదేశాలకు వెళ్ళుటా? వెళ్ళకపోవటమా? ఈ వరుడు సరిగ్గా ఉండునా?" అని అడిగి చూడండి. ఆలోచనకు ప్రభువైన దేవుడు నీకు మంచి సలహాను అనుగ్రహించును. ఆయన నీకు మంచి మార్గమును చూపె తండ్రి.

ఒక వేళ పరీక్షా ఫలితాలు వ్యతిరేకంగా వచ్చియుండవచ్చును. నీవు ఎదురుచూచిన మార్కులు రాకుండా పోయి వుండవచ్చును. నీవు ఎదురుచూచిన చదువులో (Groupలో) చేరకుండ పోయి యుండవచ్చును. అందుచేత నీ జీవితమును ముగించుకొనుటకు తలంచవద్దు. మీరు మరణించుటకు జన్మించినవారు కాదు. సాధించుటకు జన్మించినవారు. నీకు ముందుగా ఒక అందమైన ప్రపంచమును ప్రభువు ఉంచుకొనియున్నారు. అందులో నీవు సంతోషంగా జీవించుటకు అనేకమైన మంచి మార్గాలు కలవు. జీవించిన యేసుతోనే, శ్రమలలోను యేసుతోనె. భయపడవద్దు! సంకోచించవద్దు! ధూళిని తట్టి రెక్కాడించి లెమ్ము. నీకు సహాయం చేయుటకు ప్రభువైన యేసు వేచియున్నారు. నీ కన్నులకు అందముగా ఉన్నది అన్ని నమ్మవద్దు. అందం ఆపదకరమైన పచ్చనిదని కరువును ఎంచుకొనవద్దు.

## పాపమునుండి జీవించుటకు పరుగెత్తు

నా ప్రియమైన పిల్లలారా. ఈ మొత్తం ప్రపంచము పాపము, అన్నింటిలోను పాపము అని పాపములో నిండుకొనియున్నది. పెరిగి యున్న విజ్ఞానము ఈనాడు మనలను పాపమునకు నేరుగా నడిపించుచున్నది. ఈ పాపపు ప్రపంచములో లోతు యొక్క కుటుంబమును తప్పించిన ప్రభువు, మిమ్ములను తప్పించుటకు శక్తిమంతుడుగానున్నాడు. తన యవ్వనకాల ఇచ్చను తీర్చుకొనుటక్కు తనకు ఒక అవకాశము వచ్చినప్పుడు కూడ, ఇంత పెద్ద పాపము, నా దేవాది దేవునికి వ్యతిరేకముగా ఎలా చేయగలను? అని తన వస్త్రములను వదిలివేసి పరుగెత్తారు యోసేపు. బానిసగా వెళ్ళిన ఆయన తనయొక్క 30వ ఏండ్ల వయసులో ఐగుప్తు దేశమునకు అధిపతిగా ప్రభువు హెచ్చించారు.

**పాపములో తడబడి పడిపోయి తప్పించుకొనుటకు మార్గమును తెలియకుండా తపించుచున్నావా? ఎవరికి పనికి రాని ఉప్పు స్తంబముగా ఉండకు. ఇది నీవు లేవవలసిన కాలము. ఇదిగో ప్రభువు నీ చేతులను పట్టుకొనియున్నారు. లేచి నీవు చేసిన పాపములను దేవుని సమూహములో ఒప్పుకొనుము, పాపక్షమాపణ పొందుకొనుము. తిరిగి చూడకుండా, ప్రాణము కాపాడుకొనుటకు వెనుకవైపు వాటిని మరచిపోయి, ముందున్న వాటిని వెంబడించుము, గురివైపు పరుగెత్తు. నిత్యజీవము అను బహుమతి నీ కొరకు ఉంచబడియున్నది.**

# ఆలోచనలో గొప్పవారు

# హాయి పట్టణము!

పరిశుద్ధ గ్రంథములో ఇశ్రాయేలు ప్రజలకు ఎదురైన యుద్ధములు పోరాటములు, వారికొరకు ప్రభువు చేసిన యుద్ధములను "ఈ ఆలోచనలో గొప్పవారు" అన్న శీర్షికలో మనము చదువుచు వచ్చుచున్నాము. ఆ వరుసలో ఇశ్రాయేలీయులు మొట్టమొదటగా ఓడిపోయిన మొదటి యుద్ధము, ప్రభువు వారికి ఆలోచననుగ్రహించి వారిని జయము కలిగించిన ఆ యొక్క తెలివైన ప్రణాళికను గురించి ఈ నెల మనము చూడబోవుచున్నాము.

సముద్రమును కాలిబాట ద్వారా నడచినవారు, అడ్డొచ్చిన యొర్దానును సులభంగా దాటినవారు, బలముతో మూయబడియున్న యెరికో గోడను స్తుతి ద్వారా పడగొట్టారు, కొద్ది మంది ప్రజలు కలిగిన హాయి పట్టణములో పడిపోయిన సంగతి మీకు తెలుసునా? అవును! ప్రభువుయొక్క మహత్తయిన క్రియలను శక్తులను చూచిన ఇశ్రాయేలీయులు, తాము సేవించే యెహోవా ఎవరు అనునది, ఆయన యొక్క ఎదురుచూపులు ఏమిటి అని ఎరుగకుండుట ఫలితమే హాయి అనబడే ఆ చిన్న పట్టణములో ఓడిపోవుట జరిగినది.

ఈ సంఘటనలో ఆకాను అవిధేయత ఒక వైపు ఉండినను, ముందుగానే కొన్ని విజయములు చూచుటవలన ప్రభువు వద్ద సలహాను అడుగకయే తమ యొక్క స్వబలముచేత హాయిని ఎదుర్కొనుటకు యెహోషువా నాయకత్వములో ముందడుగు వేయుటవలన వారికి దొరికిందేమిటంటే హాయి పట్టణస్థుల ద్వారా తరుమబడిన అనుభవమే! అయిన మన ప్రభువు చేయి విడుచునా? నిశ్చయముగా లేదు, ఆయన కనికరములో గొప్పవాడు.

అవును! యెహోషువ ప్రభువు వద్ద దీనిగురించి విచరించి తమ యొక్క తప్పులను సవరించిన తరువాత ఆలోచనలో గొప్పవాడైన మన ప్రభువు వారికి ఆశ్చర్యకరమైన విధంగా ఒక ప్రణాళికను అందజేశారు.



**ఆ ఇశ్రాయేలీయులు మూడు గుంపులుగా విడిపోయి దాగియుండి యుద్ధము చేయుట.**

**మొదటి గుంపు: హాయి పట్టణమునకు వెనుకవైపు దాగియుండుమని 30,000 మందిని రాత్రి బస చేయించడం.**

**రెండవ గుంపు: యెహోషువయు అతనితోకూడనున్న కొద్దిమంది యుద్ధపురుషులు హాయికి ఎదురుగా గుడారములతో దిగుట.**

**మూడవ గుంపు: బెతెలుకు, హాయికి మధ్యలో – హాయి పట్టణములో పైబాగాన 5,000 మందిని దాగియుండునట్లు చేసిరి.**



హాయి పట్టాణస్థులను సులభంగా ఎదుర్కొనవచ్చునూ అని తలంచి 3,000 మందితో ఎటువంటి సలహా, సహాయం అడుగకుండా వెళ్ళిన ఇశ్రాయేలీయులు దెబ్బతగిలిన వెంటనే ప్రభువు వద్ద శరణుజొచ్చారు. చిన్న విషయమే కదా ప్రభువు వద్ద అడుగనవసరం లేదు, మనమే చూచుకొనవచ్చును, అని తాము స్వతహాగా ప్రయత్నముచేసి దెబ్బతిని ఓడిపోయిన పరిస్థితిలో ఉన్నవారు మీరు? మన ప్రభువు అన్నింటిని ఎరిగియున్న ఓదార్పుగలవాడు. ఆయన శర్వజ్ఞాని అన్నది మరచిపోకండి! 3,000 మందిని పెట్టుకొని హాయి పట్టణమును పడగొట్టేయొచ్చు అని తలంచిన ఇశ్రాయేలీయులకు ప్రభువు ఇచ్చిన ఆలోచన 30,000 మంది ద్వారా యుద్ధము చేయు పద్ధతి. ఎన్నివేల మంది! హాయి పట్టణస్థులను ఇశ్రాయెలీయులను ఈ సారి జయించారు. ఆయన ఆలోచనలో గొప్పవారు.

చూడండి! ప్రభువు యొక్క ఆలోచనలు లోతైనవి. దీనిని చదువుచున్న యవనస్తులారా! ఒక పట్టణమును స్వతంత్రించుటకు ప్రభువు గైకొనిన యుక్తులను గమనించారా? ఆ కాలములో మాంసముతో యుద్ధము జరిగెను. కాని, మనము నివసించే ఈ అంత్యదినములలో, మాంసముతొ రక్తముతో యుద్ధము మనకు లేదు; మారుగా సాతా క్రియలను ఎదుర్కొనే యుద్ధము.

కొంచెం ఆలోచించండి! తమకు వాగ్దానము చేయబడిన పట్టణమును యెహోషువ యొక్క సంతతివారు ప్రభువు యొక్క మార్గదర్శకాలను జాగ్రత్తగా వెంబడించి, దానికి లోబడి తమకు స్వతంత్రించుకున్నారు. దానివలె ఈ రోజు నివసించే మీకు వాగ్దానము చేయబడిన నీ పట్టణము నీవు స్వతంత్రము చేయబడిందా?


ప్రభువు యొక్క ఉజ్జీవ వీరులారా! మీ ప్రాంతమును ఆక్రమించియున్న శత్రువును కనుగొని, యెహోషువ తరములవారిని గురిపెట్టి తాకిడి జరిపి, యుద్ధములో విజయము పొంది, మీ కొరకు స్వంతముకావించుకొనుటకు మీరు ఇప్పుడే సిద్ధపడండి!.

**"దినములు చెడ్డవి గనుక, మీరు సమయమును పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు,..." (ఎఫెసి 5:16).**

# ప్రయాసము

నా ప్రియమైన తమ్ముళ్ళు, చెల్లెల్లకు యేసు నామములో అభినందనలు. మీరు క్షేమమని తలంచుచున్నారు. ప్రభువునందు మిమ్ములను అభినందించుచుచు. ఈ నెల కథనాన్నిప్రారంభించుచున్నాను. ఈ కథనము యొక్క ముఖ్యాంశం "ప్రయాసపడెను" (He Had Worked/Laboured). "పాటుపడిన వ్యవసాయకుడే మొదట ఫలములలో పాలు పుచ్చుకొనవలసినవాడు." (2 తిమోతి 2:6) అని చదువుచున్నాము. ఈ వాక్యమును పౌలుగారు తనయొక్క ఆత్మీయకుమారుడైనటువంటి తిమోతికి క్రీస్తు నామముకొరకు మనము ఎలా ఒక మంచి సైనికుడిగా పోరాడి ప్రయాసపడవలెను అని మరొకవైపు వ్రాసినదవుతుంది. అవును స్నేహితులారా, క్రీస్తు కొరకు మనము జీవించునప్పుడు పలు సందర్భాలలో ఉపద్రములద్వారా పోవుటకద్దు. అపోస్తలుల కార్యములు పుస్తకమును మీరు చదివినట్లయితే అపోస్తలులు, శిష్యులు క్రీస్తు నామము కొరకు ఎన్ని పాట్లు పడ్డారు అనునది మనము చూడవచ్చును.

అది మాత్రమేకాదు, యేసు క్రీస్తు వారే, మనకొరకు ఎన్ని పాట్లుపడి సిలువ మరణము పొందారు అనేది కొంచెం ఆలోచించి చూడండి. ఆయన ఆ రోజు పడిన పాట్లు ఫలితముగానే మనమందరము మనయొక్క పాపములనుండి విడుదలపొంది ఈ రోజు విశ్వాసులుగా ఉన్నాము. దానితోకూడ ఆయన యొక్క ప్రయాసముల మూలముగాను, మరణమువరకు ఆయనను తగ్గించుటవలన "దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, (తనయొక్క కుడిపార్శ్వమున కూర్చుండబెట్టి) ప్రతినామమునకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను" (ఫిలిప్పీ 2:9-11) అని చదువుచున్నాము.



ప్రయాసము ఖచ్చితంగా ఫలితమునిస్తుంది (Hard work yields results) అది కూడ క్రీస్తులోపడు ప్రయాసము నిశ్చయముగా ఫలితమునిస్తుంది. "పాటుపడిన వ్యవసాయకుడే మొదట ఫలములలో పాలు పుచ్చుకొనవలసినవాడు." (2 తిమోతి 2:6) అని చెప్పుచున్నది. మీరు కూడ ప్రయాసపడెదరా? పాఠశాల, విద్యార్థినీ విద్యార్థులందరు బాగా ఉత్తీర్ణత సాధించడాన్నికి ప్రయాసపడెదరా? కళాశాల విద్యార్థినీ, విద్యార్థులందరు మీ కళాశాల పాఠాలలో మంచి ఉత్తీర్ణతకొరకు, పట్టాకొరకు ప్రయాసపడుచున్నారా? మీరు అలా ప్రయసపడునప్పుడు, దాని కొరకైన ఫలితము నిశ్చయముగా మీకు దొరుకుతుంది. అనేదానినే ఈ వాక్యము మనకు ధృఢపరుస్తుంది.

వీటికిపైగా, యేసుక్రీస్తుకొరకు మీరు మంచి సాక్షిగా ఉండుటకు ప్రయాసపడండి? అవును స్నేహితులారా, ఒక క్రైస్తవుడిగా మన యొక్క ప్రథమ ఆహ్వానము మరియు బాధ్యత ఏమిటంటే, యేసుక్రీస్తు వారికి నిజమైన శిష్యుడుగా ఉండుట, అందుకొరకు ప్రయాసపడండి. మీ పాఠశాల, కళాశాల మరియు పనిచేయు స్థలములలో మీరు మీ విశ్వాసముకొరకు ప్రయాసపడవలెను. దానిని మీరు కష్టమైన పరిస్థితులుగా ఎంచకుండా వాటిని క్రీస్తులో ఆత్మవిశ్వాసముతో మీరు వాటిని ఎదుర్కొనునప్పుడు మీ యొక్క ప్రయాస ఫలితము మీకు అనుగ్రహించుటకు దేవుడు నిజమైనవాడుగా ఉన్నాడు.